# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి ⟷ చీఫ్ పేట్రన్ డా. పి.నారాయణ

Oct-2013





'ఆయుష్మాన్‌భవ' పథకం కార్డులు అందజేసి ప్రారంభిస్తున్న జేసీ లక్ష్మీకాంతం, పీడీ విజయలక్ష్మి. చిత్రంలో నారాయణ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ వీరనాగిరెడ్డి, సీఈవో పట్టాభిరామిరెడ్డి

## 'ఆయుష్మాన్‌భవ' నారాయణకే సాధ్యం

**- బి.లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్**

'ఆయుష్మాన్ భవ' లాంటి పథకం అమలు చేసేందుకు ఒక్క నారాయణ హాస్పిటల్‌కు మాత్రమే సాధ్యపడుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. సెప్టెంబరు 25న నారాయణ హాస్పిటల్‌లో జరిగిన 'ఆయుష్మాన్‌భవ' పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆయుష్మాన్‌భవ' పథకం చిన్నారుల కోసం వారి ఆరోగ్యం కోసం రూపొందించిన ఒక అద్భుత పథకం. నారాయణ హాస్పిటల్ లో అద్భుత ప్రతిభ కలిగిన చిన్నపిల్లల డాక్టర్ల బృందం ఉంది. వారికి సహాయపడే అత్యంత అధునాతన యంత్ర పరికరాలున్నాయి. దాంతో పాటు నారాయణ యాజమాన్యం సేవాగుణం కలిగి ఉండటం వల్ల ఈ పథకం రూపుదిద్దుకుంది. చిన్న పిల్లలకి సంబంధించి మొదటి సంవత్సర కాలంలో సరైన వ్యాధి నిరోధక టీకాలు, తల్లిపాల సరఫరా, ఇతర ఆహారపు అలవాట్లతో పాటు వారి ఆరోగ్యాన్ని చక్కగా పరిరక్షించాలి..అది వారి నూరేళ్ల జీవితానికి బహుమతి. ఇంత విలువైన ఈ మొదటి సంవత్స రంలో ఈ ఆయుష్మాన్‌భవ పథకం గొప్ప వరం. సరైన మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ద్వారా ఈ ఆయుష్మాన్‌భవ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ పథకం ప్రయోజనాన్ని కాపాడతామని హామీనిచ్చారు. నారాయణ మెడికల్ గ్రూప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సర్వేపల్లి విజయకుమార్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా వ్యాధి నిరోధక టీకాలతో పాటు ఏడాది పాటు స్పెషలిస్టు డాక్టర్లచే వైద్యసలహాలు, సంవత్సర కాలంలో ఒకరోజు, చిన్నపిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేస్తారు. ఇంకా చిన్నారులకి ఏదైనా అనారోగ్యం సంభవిస్తే వెయ్యి రూపాయలు ఖరీదైన వైద్య పరీక్షలతో పాటు డాక్టర్ల సేవలు, బెడ్‌ఛార్జీలు ఉచితంగా అందుతాయని చెప్పారు. నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరనాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం నారాయణ వైద్యశాల ఎప్పటికప్పు డు సరికొత్త పథకాలతో ప్రజలకు ఆరోగ్య అవగాహనను పెంపొం దించడంలో ఒక ప్రత్యేకతను సాధిస్తుందన్నారు. నారాయణ వైద్యశాల చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ వేణుగోపాల్‌శర్మ మాట్లాడుతూ ఆసుపత్రిలో చిన్నపిల్లల విభాగం ప్రత్యేకతను తెలియజేశారు. నారాయణ వైద్యశాల ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ దేసు రామమోహన్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు ఈవీఎస్ నాయుడు, జిల్లా పీఎంపీ అధ్యక్షుడు శాకవరపు వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు రంగనాధపాయి, పీఎంపీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ ఆస్పత్రి ఏజీఎం భాస్కర్‌రెడ్డి నిర్వహించారు.



ప్రసంగిస్తున్న డా॥ విజయ్‌కుమార్, సిహెచ్. భాస్కర్‌రెడ్డి, డా॥ దేసు రామమోహన్, డా॥ వేణుగోపాలశర్మ



జేసీని సన్మానించి, జ్ఞాపికను అందజేస్తున్న డాక్టర్ సతీష్‌కుమార్ పట్టాభిరామిరెడ్డి, వీరనాగిరెడ్డి, పక్కన పీడీ విజయలక్ష్మి


ప్రాణాలు నిలిపే నారాయణ ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ - 2లో..

- 3లో.. తలలో నీరు.. ఎండోస్కోపి ద్వారా శస్త్రచికిత్స


ప్రశ్నకు సమాధానం - 4లో..

ఆరోగ్యశ్రీలో నారాయణదే అగ్రస్థానం - 5లో..


**ACT City ఛానల్‌లో ఈ వారం మీ డాక్టర్**

 డాక్టర్ జీవరత్నం (ఆప్తమాలజీ) తేది: 20-10-13 (ఆదివారం సా॥ 5 గం.)


 డాక్టర్ కె.ప్రవీణ్‌కుమార్ (నెఫ్రాలజీ) తేది: 27-10-13 (ఆదివారం సా॥ 5 గం.)


 డాక్టర్ శ్రీరామ్ సతీష్, (జనరల్ సర్జరీ) తేది: 03-11-13 (ఆదివారం సా॥ 5 గం.)


అక్టోబరు 2013 | ఎడిటర్- ఫయాజ్ | వెల అమూల్యం

# ప్రాణాలు నిలిపే నారాయణ ఎమర్జెన్సీ & క్రిటికల్ కేర్

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు, అది జరిగిన మొదటి అరగంటను ప్లాటినం మూమెంట్ అంటారు. ప్రాణాపాయాన్ని తప్పించగల అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. రెండో అరగంటను గోల్డెన్ మూమెంట్ అంటారు. ఆ తర్వాతి క్షణాలను సిల్వర్ మూమెంట్ అంటున్నారు. గోల్డెన్ మూమెంట్‌లో ప్రాణాపాయాన్ని తప్పించడానికి మంచి అవకాశం ఉంది. ఆ తర్వాతి క్షణాల్లో ఓ మోస్తరు అవకాశాలుంటాయి. ఒక ప్రమాదమో, గుండెపోటో, పక్షవాతం లాంటి ఆరోగ్య సమస్య ముప్పులను తప్పించే అవకాశం ఉంది. ఇప్పుడు నారాయణ ఆస్పత్రిలో ఇటువంటి అత్యవసర విభాగం ఉంది. అది దేశంలోనే పేరు తెచ్చుకుంది.



క్రిటికల్ కేర్‌లో రోగికి సేవలు అందిస్తున్న నర్సులు



డాక్టర్ ఎస్. సతీష్‌కుమార్




డాక్టర్ ఎం. శ్రీనివాస్



డాక్టర్ కె. రఘు

## దేశానికే తలమానికం రాష్ట్రానికే గర్వకారణం

ఏదైనా అత్యవసరమైతే నారాయణలోని 9000005471 ఎమర్జెన్సీ విభాగానికి ఫోను చేయాలి. ఈ ఫోను సమాచారం అందగానే ఎమర్జెన్సీ విభాగం ఒక్కసారిగా అప్రమత్తమైపోతుంది. ఈ సమాచారం ఎప్పుడు అప్రమత్తంగా ఉండే అంబులెన్స్‌కు వెళ్లిపోతుంది. అప్పటికే అక్కడ సుశిక్షితుడైన డ్రైవరు, అంబులెన్స్ టెక్నీషియన్‌కు చేరిపోతుంది. వారు ఎక్కడ నుంచి రోగిని తీసుకురావాలో అక్కడికి క్షణాలమీద బయల్దేరుతారు. రోగికి ప్రమాదకరంగా ఉన్న ప్రాంతానికి చేరి అంబులెన్స్‌లోకి ఎక్కించుకోగానే ఆ సమాచారాన్ని ఎమర్జెన్సీ విభాగానికి చేరవేస్తారు. ఇక డాక్టర్ల బృందం అప్రమత్తమై ఆయా విభాగాలకు సమాచారాన్ని చేరవేస్తారు. నర్సులు, టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది నారాయణ ఎమర్జెన్సీ వి భాగానికి అప్రమత్తమవుతారు .రోగిని అంబులెన్స్ తేగానే అప్పటికే అప్రమత్తమైన డాక్టర్లు లోకి ఎక్కించగానే అవసరమైన కృత్రిమ శ్వాస, ఇతర ఏర్పాట్లను చేయగలిగే టెక్నీషియన్ అంబులెన్స్ ను అంటిపెట్టుకొని ఉంటాడు. అతడు యూకేలోని ఎస్సెక్స్ అంబులెన్స్ గ్రూప్‌లో శిక్షితుడైన వాడు కావడం వల్ల దాదాపు ఒక డాక్టరుకు సమానంగా పనిచేయగలుగుతాడు.



క్రిటికల్ కేర్ విభాగం


అలాగే డ్రైవరు కూడా సమయం రోగి కోలుకోవడానికి అవసరమైన విలువ తెల్సినవాడు. అతను రోగిని ఏర్పాట్లను చేస్తారు.

అందుకే ఎన్నో వైద్య విద్యాసంస్థలు ఇక్కడికి సూచనలు సలహాల కోసం వస్తుంటాయి. ఇక్కడ ఆచరిస్తున్న పద్ధతులను పరిశీలిస్తుంటాయి. ఒక రోగికి ప్రాణాపాయ పరిస్థితిలో ఇచ్చే సేవలకు ఎంతో ప్రాధాన్యముంది. వాటిని అందించడంలో ఎంతో ఔచిత్యముంది. అందుకే వాటికి అంత విలువ. ఆ విషయంలో నారాయణ ఆస్పత్రిది రాష్ట్రంలో అగ్రస్థానం.



# శస్త్ర విజయాలు

## తలలో నీరు.. ఎండోస్కోపి ద్వారా శస్త్రచికిత్స



రోగికి ఎండోస్కోపి శస్త్రచికిత్స (ఇన్‌సెట్)లో రోగి

ఇవి రెండు రకాలు (ఎ) పుట్టుకతో వచ్చేది (బి) తర్వాతి కాలంలో వచ్చేదిశరీరంలోని మెదడుకు నరాలకు సంబంధించిన జబ్బుల ద్వారా తలలో నీరు చేరుతుంది. ఈ నీరును సెరిబ్రోస్వయినల్



ఆపరేషన్లు నిర్వహించిన న్యూరోసర్జన్లు డాక్టర్ అమిత్ అగర్వాల్, డాక్టర్ హరీషా




ఫ్లూయిడ్ (సిఎస్ఎఫ్) అంటారు. తల బరువెక్కుట, తలనొప్పి, వాంతులు, తల తీవ్రమైన ఒత్తిడికి లోనవటం వలన అత్యవసర శస్త్ర చికిత్స అవసరమవుతుంది. ఈ పరిస్థితిలో శస్త్రచికిత్స జరగకుంటే మెదడులోని రక్త నాళాలు చిట్లి ప్రాణాపాయము సంభవిస్తుంది.ఎండోస్కోపిక్ సర్జరి అనేది తలలో నీరును తొలగించటానికి ఒక ఆధునికమైన శస్త్రచికిత్స విధానం. ఈ విధానంలో ఎండోస్కోపి ద్వారా తలలో నీటిని తొలగిస్తారు. ఎండోస్కోపిని తలలో ప్రవేశపెట్టి నీరు చేరిన చోట ఎండోస్కోపిక్‌కు అమర్చిన కెమెరా ద్వారా నీరు చేరిన చోటుని చూసి అక్కడ ఆ నీరును తొలగించటానికి చిన్న పరికరం ద్వారా చిన్నపాటి రంధ్రము వేసి ఆ నీటిని మెదడు పరిసర భాగాలకు ప్రవేశింప చేస్తారు. అలా ప్రవేశించిన నీరు మెదడులోను, అక్కడి నుంచి శరీర భాగాలకు చేరి విసర్జింపబడుతుంది. ఈ ఆధునిక శస్త్రచికిత్స ద్వారా ఎలాంటి ప్రాణాపాయ సమస్యలు లేకుండా చేయవచ్చు.



45 ఏళ్ల వయస్సు గల ఒక మహిళ తీవ్రమైన తలనొప్పి,వాంతులు, మగతగా ఎమర్జన్సీగా ఆసుపత్రిలో చేరింది. ఈమెకు ఎంఆర్ఐ పరీక్షలు చేసిన అనంతరం తలలో నీరు చేరిందని వైద్యులు నిర్ధారించారు. వెంటనే అత్యవసర శస్త్రచికిత్సను ఎండోస్కోపి ద్వారా కేవలం 40 నిమిషాల్లోనే పూర్తి చేసి వెంటనే ఆమె వ్యాధి లక్షణాలు తొలగిపోయాయి. ఆహారం తీసుకుంటూ మూడురోజులలోపే పూర్తిగా కోలుకొని ఇంటికి వెళ్లింది.

## బాలుడికి శస్త్రచికిత్సతో ఊరట

తొమ్మిదేళ్ల బాలుడు పుట్టుకతో వచ్చిన తలలో నీటి సమస్యతో ఇప్పటి వరకు 4సార్లు చెన్నై, తిరుపతి వంటి నగరాలలో పాత పద్ధతిలో శస్త్రచికిత్స (తలపై రంధ్రంవేసి ట్యూబు ద్వారా ఆ నీటిని పొట్టకు గాయం చేసి వదలడం) చేయించుకున్నాడు. అయినప్పటికి ఆ జబ్బు తగ్గకపోవడంతో నారాయణ ఆసుపత్రిలో న్యూరో సర్జన్లు డాక్టర్ హరీషా, డాక్టర్ అమిత్ అగర్వాల్‌లను సంప్రదించారు. వారు బాలునకు మరల సి.టి.స్కాన్ పరీక్ష నిర్వహించి, తలలో పెట్టిన ట్యూబు పక్కకు తొలగి ఉండటం (బ్రెయిన్‌లో నీరు ఎక్కువగా చేరి ఉండటం గమనించారు. ఎండోస్కోపి సర్జరీ ద్వారా ఆ బాలునకు చికిత్స నిర్వహించి 7 రోజుల తర్వాత డిశ్చార్జి చేశారు. ఇప్పుడు బాలుడు ఆ వ్యాధి నుంచి పూర్తిగా కోలుకున్నాడు.




తలలో నీటిని తెలిపే ఎంఆర్ఐ

### ఈ ఎండోస్కోపి అధునాతన చికిత్స వలన ఉపయోగాలు

శస్త్రచికిత్సకు సంబంధించి తలలో ట్యూబు అమర్చవలసిన అవసరంలేదు. ఈ ఆపరేషన్ వలన ఇన్‌ఫెక్షన్స్ రాదు. ఆపరేషన్‌ను స్వల్ప వ్యవధిలో చేయువచ్చు. రోగి ఆసుపత్రిలో ఎక్కువరోజులు ఉండాల్సిన అవసరం లేదు. పాత శస్త్రచికిత్సలో వలె పొట్టకు గాయం చేయువలసిన అవసరంలేదు.

ఈ శస్త్రచికిత్స కెమెరాతో తలలోపలి భాగాలను చూస్తూ చేస్తున్నందున నిర్దిష్టమైన ఖచ్చితమైన భాగంలోనే చేస్తారు. ఇలాంటి వ్యాధికి ఎండోస్కోపి సర్జరీ మాత్రమే సరైన శస్త్రచికిత్స విధానం.

# ప్రశ్నకు సమాధానం

ప్రశ్నకు ప్రశ్న సమాధానం కాదు.సరైన వివరణతో కూడిన అవగాహన ఎంతో ఊరటనిస్తుంది. అందరికి అవగాహన కలిగించే ఈ వేదికలో ఎన్నో సమాధానాలు లభిస్తాయి. ఇది మీకోసమే.


డాక్టర్ కె.స్వప్న ఎం.ఎస్ ఆప్తమాలజీ

**వంశీకృష్ణ, గూడూరు**

ప్రశ్న: డయాబెటిక్ రెటినోపతి అంటే ఏమిటి? ఈ వ్యాధి ఎవరికి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి.

జ: 'డయాబెటిక్ రెటినోపతి చక్కెర వ్యాధి వల్ల వచ్చే విషమ ఫలితాలలో ఒకటి. ఇది అంధత్వానికి ముఖ్య కారణం. ఈ వ్యాధి కంటిలో రెటినా అను ఒక పొరలోని సూక్ష్మ రక్తనాళాలు చిట్లడం వలన వస్తుంది. మంచి చూపు కోసం రెటినా పొర ఆరోగ్యంగా ఉండాలి. ఈ వ్యాధి ప్రాథమిక దశలో రెటినా పొర దెబ్బతిన్నా (పాడయిపోయినా) కంటిచూపులో మార్పులు కనిపించవు. కాలక్రమేణ రెటినా పొర ఎక్కువగా పాడవడం వలన చూపు మందగిస్తుంది. రెండు కళ్లలోనూ ఈ లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి ముదిరినంత వరకు కంటిలో నొప్పి, చూపులో మార్పు సామాన్యంగా ఉండకపోవచ్చు. చాలాకాలంగా చక్కెర వ్యాధితో బాధపడే వారిలో ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువ.

**హేమ, సైదాపురం**

ప్రశ్న: మా తల్లిదండ్రులకు నీటి కాసులు వ్యాధి (గ్లకోమా) ఉంటే అది మాకు సంక్రమించే అవకాశం ఉందా?

జ: అలా సంక్రమించే అవకాశాలు తక్కువే కానీ వచ్చే ప్రమాదం కాస్త ఎక్కువగా ఉండవచ్చు. నీటికాసుల వ్యాధి రావడానికి దోహదపడే ప్రధాన అంశాలు... వయస్సు 50ఏళ్లు, ఎప్పుడైనా కంటికి దెబ్బతగిలి ఉండటం, స్టెరాయిడ్స్ వాడకం, చక్కెర వ్యాధి, కుటుంబంలో ఎవరికైనా గ్లకోమా ఉండటం. పైన తెలిపిన వాటిలో ఏదైనా ఒకటి ఉంటే క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకోవాలి.


డాక్టర్ ఆర్. సాంబశివారెడ్డి పీడియాట్రిక్స్

**రాహిల్ తాజ్, నెల్లూరు**

ప్రశ్న: పిల్లల్లో జ్వరంతో వచ్చే ఫిట్సు ప్రమాదమా?

జ: ఐదేళ్ల లోపు వయస్సున్న పిల్లల్లో కొంతమందికి జ్వరం వచ్చినప్పుడు ఫిట్సు వస్తూ ఉంటాయి. చాలావరకు ఇవి ప్రమాదం కలిగించవు. ఇవి వచ్చినప్పుడు వెంటనే పిల్లల వైద్యుడిని సంప్రదించాలి. ఇలాంటి పిల్లల్లో చాలామందికి పరీక్షలు కూడా పెద్దగా అవసరం ఉండవు. పిల్లల వైద్యుడు అవసరమైతే సీటీస్కాన్, ఇఇజి లాంటి పరీక్షలు నిర్వహిస్తారు. సాధారణంగా జ్వరంతో వచ్చే ఫిట్సుకు పెద్ద చికిత్స అవసరం ఉండదు. బిడ్డకు ఐదేళ్ల వయస్సు వచ్చేంతవరకు ఎప్పుడు జ్వరం వచ్చినా జ్వరం మందుతో పాటు రెండు మూడు రోజులు ఫిట్సు మందు కూడా వాడితే సరిపోతుంది. కొద్దిమంది పిల్లలలో ఫిట్సు మరీ ఎక్కువగా వస్తున్నప్పుడు లేదా ఇవి బిడ్డకు ప్రమాదం కలిగించవచ్చని పిల్లల వైద్యుడు భావించినప్పుడు ఫిట్సు మందులు 2 నుంచి మూడేళ్ల పాటు రోజూ వాడవలసి వస్తుంది.


డాక్టర్ జి.పి.విజ్ఞాన్‌కుమార్ పల్మనాలజిస్ట్

**మురారి, కావలి**


ప్రశ్న: మా నాన్న గారికి సి.ఓ.పి.డి అనే వ్యాధి ఉన్నట్లు డాక్టరు చెప్పారు. పీల్చే మందులు, ఆక్సిజన్ వాడమని చెప్పారు. తను ఎన్ని రోజులు మందులు వాడాలి?

జ : సి.ఓ.పి.డి అనే వ్యాధి పూర్తిగా తగ్గని వ్యాధి. దాని కొరకు పిఎఫ్‌టి, ఎబిజి అనే పరీక్షలు చేయించుకోవాలి. ఎబిజిలో రక్తంలో ఆక్సిజన్ 55 కంటే తగ్గినప్పుడు ఎల్.టి.ఓ.టి (లాంగ్ టర్మ్ ఆక్సిజన్ థెరపి)ని వాడుతాం దాదాపు జీవితాంతం ఆక్సిజన్ వాడాల్సిన అవసరం ఉంటుంది.

## వైద్య ఆచార్య


నటరాజ్ సి. హిరేమఠ్

| | |
|---|---|
| పేరు | : నటరాజ్ సి. హిరేమఠ్ |
| స్వస్థలం | : బెంగుళూరు |
| ఎంబీబీఎస్ | : కర్నాటక మెడికల్ కాలేజి, హుబ్లీ, (1971) |
| డీవీడి | : కర్నాటక మెడికల్ కాలేజి, హుబ్లీ, (1973) |
| ఎండీ | : బెంగుళూరు మెడికల్ కాలేజి (1983) |
| డి.వి.ఎల్ | : కర్నాటక ఇనిస్టిట్యూట్ మెడికల్ సైన్సెస్ |
| అధ్యాపకుడిగా | : (కె.ఐ.ఎం.ఎస్) (1988-2000) |
| ఆచార్యుడిగా | : (హెచ్‌వోడీగా)కెఐఎంఎస్ (2000 -2002), బెంగుళూరు మెడికల్ కాలేజి (2002-2005), అంబేద్కర్ మెడికల్ కాలేజి (2005-2013)ఎన్ఎంసీ (2013నుంచి) |
| ప్రత్యేకత | : డి.వి.ఎల్ |
| ప్రాతినిధ్యం | : ప్రాంతీయ, జాతీయసభలు, సమావేశాల్లో |
| పత్రాల సమర్పణ | : ప్రాంతీయ,జాతీయ సదస్సుల్లో |
| అధ్యక్షత | : పలు శాస్త్రీయ సమావేశాలకు |
| ఎంసీఐ ఇన్స్పెక్టర్ | : ఐదేళ్లు |



## నా ప్రాణం నిలిపారు : కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

### నెల్లూరు నగర టీడీపీ అధ్యక్షుడు

నారాయణ ఆస్పత్రివారు నా ప్రాణం కాపాడారు. నాకు గుండెపోటు వచ్చిందని తెల్సిన తక్షణం స్పందించారు. కేవలం ఒక గంటలో స్టంట్ వేశారు. మా మామగారు డా॥ నారాయణరెడ్డి మత్తు వైద్యనిపుణులు. నారాయణ ఆసుపత్రిలోని డా॥భక్తవత్సలరెడ్డిని సంప్రదించగా.. ఆయన వెంటనే అలర్ట్ అయ్యారు. నారాయణ ఆసుపత్రిలోని వైద్యనిపుణులకు విషయాన్ని తెలియజేశారు. నేను ఆసుపత్రికి చేరేటప్పటికే నాకు చికిత్సకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కేవలం ఒక గంటలో నాకు స్టంట్ వేయగలిగారు. నేను నారాయణ ఆసుపత్రికి కాకుండా చెన్నై వెళ్లాలని ప్రయత్నించి ఉంటే కనీసం వెంకటాచలం కూడా దాటి ఉండేవాడిని కాను. ముఖ్యంగా నా ప్రాణదాత డాక్టరు భక్తవత్సలరెడ్డి. ఆయన సకాలంలో స్పందించకపోయి ఉంటే ఈరోజు మీతో మాట్లాడటానికి నేను లేను. ఆయనకు, ఆస్పత్రివారికి నా ధన్యవాదాలు.

# ఆరోగ్యశ్రీలో నారాయణదే అగ్రస్థానం

**పేదవాడికి**

**రోగమొస్తే దేవుడే దిక్కు అని నిట్టూర్చేవారు . అది గతం. ఇప్పుడు ఆరోగ్యశ్రీ ఉందిగా అంటున్నారు. అంతటి ధైర్యాన్ని, జీవితంపై ఆశను కల్పించిన ఘనత ఆరోగ్యశ్రీదే. అంతేకాదు ఎన్నో జీవితాలకు పునర్జన్మను ఇచ్చింది కూడా ఆరోగ్యశ్రీనే. ప్రభుత్వ పథకాల్లో విశేష ప్రాచుర్యాన్ని పొంది పేదల ఆరోగ్యానికి సంజీవనిగా మారింది ఆరోగ్యశ్రీ. ఇది నిజంగా ఆరోగ్యసిరినే.**


రాజీవ్ ఆరోగ్యశ్రీ ఓపీలో రోగుల పత్రాల పరిశీలన

అందరికీ ఆరోగ్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలులో నెల్లూరు నగరంలోని నారాయణ మెడికల్ కాలేజి ఆసుపత్రి

| | |
|---|---|
| ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన రోగులు | 37,429 |
| ఆరోగ్యశ్రీ ద్వారా శిబిరాలు | 329 |
| మొత్తం పరీక్షించిన రోగులు | 58,378 |
| శిబిరాలు నిర్వహించిన జిల్లాలు | 10 |
| శిబిరాల ద్వారా వచ్చిన ఔట్ పేషెంట్లు | 3,520 |
| ఇన్‌పేషెంట్లు | 749 |

ముందంజ వేసింది. ఈ పథకం అమలుతో పాటు సేవా కార్యక్రమాలను కూడా జోడించి నారాయణ ఆసుపత్రి ప్రత్యేకతను సాధించింది. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగుల సంఖ్య పెరుగుతుండడంతో ఆసుపత్రి వర్గాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి. జిల్లాలోనే కాకుండా పొరుగు జిల్లాల్లోనూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్యశ్రీకి అర్హులైన రోగులను ఎంపికచేసి శస్త్రచికిత్సలు నిర్వహించడంలో రాష్ట్రంలోని నెట్ వర్క్ ఆసుపత్రుల్లో నారాయణ ఆసుపత్రి మూడో స్థానంలో నిలిచింది. ఆరోగ్యశ్రీ అమలులో తమ సాఫల్యానికి 30 సెష్పాలిటీ వైద్య విభాగాలు మరో ప్రధాన కారణమని ఆసుపత్రి నిర్వాహకులు చెబుతున్నారు.

### ఆరోగ్యశ్రీ సేవలు

నారాయణ ఆసుపత్రిలో నిష్ణాతులైన వైద్యనిపుణులచే సేవలు

ప్రతి ఆరు పడకలకు ఇద్దరు నర్సింగ్ సిబ్బంది

ఆరుగురు చీఫ్ ర్యాంకోలు

న్యూట్రీషియన్ల పర్యవేక్షణలో శుచికరమైన భోజనవసతి.

విశాలమైన జనరల్ వార్డులు

వైద్య చికిత్సల గురించి తెలిపే వైద్య కౌన్సింగ్ బృందం.

### ఉచిత వైద్యసేవలతో బాసట

నారాయణ ఆసుపత్రికి వచ్చే అవుట్ పేషెంట్లలో 60శాతం మంది ఆరోగ్యశ్రీ వారే కావడం విశేషం. వీరందరికి అవసరమైన వైద్య సేవలతో పాటు వైద్య పరీక్షలు కూడా ఉచితంగా అందించడం విశేషం. ప్రతిరోజు సుమారు 200 మందికి పైగా పరిసర జిల్లాల ప్రజలు నారాయణ ఆసుపత్రికి రావడం ఇక్కడి సేవలకు నిదర్శనం.

### కిడ్నీ మార్పిడిలో నారాయణే నెంబర్‌వన్

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలలో రాష్ట్రంలో 36 శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించిన ఏకైక ఆసుపత్రి నారాయణ. ప్రైవేట్ ఆసుపత్రులలో దీనిదే రికార్డు. 20కి పైగా డయాలసిస్ యూనిట్ల ద్వారా అత్యధిక డయాలసిస్‌లు చేస్తున్న ఆసుపత్రి నారాయణే. సీఆర్ఆర్‌టీ ద్వారా డయాలసిస్ నిర్వహిస్తున్న ఆసుపత్రిగా (హైదరాబాద్ మినహా) ఒక ప్రత్యేకతను సాధించింది.

### ప్రైవేట్ ఆసుపత్రులలో (ఆరోగ్యశ్రీ)

మొదటి స్థానంలో నారాయణ ఆసుపత్రి, (నెల్లూరు)

రెండో స్థానం బసవతారకం ఇండో-అమెరికన్ కేన్సర్ ఆసుపత్రి, (హైదరాబాద్)

మూడో స్థానం ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజి ఆసుపత్రి, (గుంటూరు)

నాల్గో స్థానం కిమ్స్ (హైదరాబాద్)

ఐదో స్థానం లలితా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, (గుంటూరు)

ఆరోగ్యశ్రీ నిబంధనల ప్రకారం మొత్తం ఆసుపత్రి పడకలలో 25 శాతం దీనికి కేటాయించాల్సి ఉంది. ఇందుకు అదనంగా నారాయణ ఆసుపత్రిలో 50శాతం పడకలను కేటాయించడం రోగులకు ఓదార్పునిస్తుంది. పైగా రోగులకు కేటాయించిన విభాగాల్లో అన్ని సౌకర్యాలు, అధునాతన యంత్రాలు కలిగి ఉండడం విశేషం.

### ప్రైవేట్ వైద్యశాలల్లో నెంబరువన్ నారాయణ



నారాయణ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో నిమ్స్ (హైదరాబాద్), స్విమ్స్ (తిరుపతి)లతో సమానమైన నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ. ఈ ప్రాంతంలోని ఆరేడు జిల్లాలకు ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధిగాంచింది. ప్రైవేటు వైద్యకళాశాలలో నెంబర్‌వన్ స్థానంలో ఉంది. సంవత్సరానికి 90వేల నుంచి లక్షమంది అవుట్ పేషంట్లకు ఉచితంగా ఓపీ టెస్టులతో పాటు ఎమర్జన్సీ, ఇన్‌పేషెంట్లకు అత్యధికంగా సెష్పాలిటీ, సూపర్ సెష్పాలిటీ వైద్యం అందిస్తూ అందరి మన్ననలు అందుకుంటోంది. ఇందుకుగాను ఆరుగురు RAMCOS (రాజీవ్ ఆరోగ్యశ్రీ మెడికల్ కోఆర్డినేటర్లు) 45-50 మంది సిబ్బందితో 24 గంటలూ ఆరోగ్యశ్రీ పేషెంట్లకు అందుబాటులో ఉంటారు.

-డాక్టరు దేసు రామమోహన్,
అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్,
ఆరోగ్యశ్రీ విభాగాధిపతి

### మళ్లీ ప్రాణం పోశారు

రాజీవ్ ఆరోగ్యశ్రీ వల్ల నా కాలు బాగుపడింది. అంతకుముందు కావలి, నెల్లూరులలో దాదాపు 6 వేల రూపాయలు ఖర్చు పెట్టాను. అయినా ఫలితం లేదు. నారాయణ ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నా ఆరోగ్యం బాగుపడింది. నాకు మళ్లీ ప్రాణం పోశారు. ఇది లేకుంటే నా పరిస్థితి ఏమిటన్నది ఊహించలేకుండా ఉన్నాను.

-పి.సూర్యం, చెంచులక్ష్మీపురం, బోగోలు, బిట్రగుంట

### ఆరోగ్యశ్రీ వల్లనే ఆరోగ్యం

రాజీవ్ ఆరోగ్యశ్రీ వల్ల నా ఆరోగ్యం బాగుపడింది. ఇది లేకుంటే నేను అప్పులపాలయ్యే వాడిని. నా కుటుంబం వీధిన పడేది. రాజీవ్ ఆరోగ్యశ్రీ సదుపాయాన్ని కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

-పిట్టబోయిన పెంచల నరసింహం, రాపూరు, నెల్లూరు జిల్లా

# కొత్త బలగం

అద్భుత వైద్యులకు అత్యున్నత అధునాతన యంత్రాలకు పెట్టింది పేరు నారాయణ మెడికల్ కళాశాల.ఎన్నో విభాగాల్లో మెరికల్లాంటి వైద్యులు తమ సేవలను అందిస్తున్నారు. ఎప్పటికప్పుడు తమ ప్రతిభాపాటవాలను రోగుల సేవలో వినియోగిస్తున్నారు. నారాయణ వైద్య బృందంలో చేరి కొత్తగా సేవలందించేందుకు మరికొందరు ముందుకొచ్చారు . వారి వివరాలివి.

డాక్టర్ జి.సంఘమిత్ర : జనరల్ మెడిసిన్, ఎంబీబీఎస్ - ఎస్.వి.ఎం.సి తిరుపతి, ఎం.డి- ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజి, సంగారెడ్డి



డాక్టర్ భరత్ నాయక్ బి. : జనరల్ సర్జరీ, ఎంబీబీఎస్- కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు, ఎం.ఎస్ -ఎస్.వి. మెడికల్ కాలేజి, తిరుపతి



డాక్టర్ ఎం.చైతన్య కుమార్‌రెడ్డి : జనరల్ సర్జరీ, ఎంబీబీఎస్ - కర్నూలు మెడికల్ కాలేజి ,కర్నూలు. ఎం.ఎస్ - నారాయణ మెడికల్ కాలేజి ,నెల్లూరు.



డాక్టర్ సిహెచ్ విజయ్‌కృష్ణ: జనరల్ సర్జరీ, ఎంబీబీఎస్- సిద్ధార్థ మెడికల్ కాలేజి, విజయవాడ, ఎం.ఎస్ - సిఎఐఎంఎస్, కరీంనగర్



డాక్టర్ కె.రశ్మి : OBST & GYN, ఎంబీబీఎస్ - ఆర్.ఎం.ఎం.సిహెచ్, చిదంబరం, ఎం.డి - అమృత స్కూల్ ఆఫ్ మెడిసిన్, కొచ్చి



డాక్టర్ పి.పార్థసారథి : జనరల్ సర్జరీ, ఎంబీబీఎస్ - ఆంధ్రా మెడికల్ కాలేజి, విశాఖపట్నం, ఎం.ఎస్ - ఆంధ్రా మెడికల్ కాలేజి - విశాఖపట్నం



డాక్టర్ పి.నళిని : పీడియాట్రిక్స్, ఎంబీబీఎస్ - పి.ఇ.ఎస్.ఐ.ఎం.ఎస్.ఆర్ -కుప్పం, ఎం.డి, ఎస్.వి.మెడికల్ కాలేజి - తిరుపతి



ఎ.బి.సురేంద్రరెడ్డి : జనరల్ సర్జరీ, ఎంబీబీఎస్ - కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు, ఎం.ఎస్ - ఎస్.వి.మెడికల్ కాలేజి - తిరుపతి



బి.ప్రవీణ్‌కుమార్ : ఆర్థోపెడిక్స్, ఎంబీబీఎస్ - గవర్నమెంట్ మెడికల్ కాలేజి, అనంతపూర్, ఎం.ఎస్ - పి.ఇ.ఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ -కుప్పం, చిత్తూరు



డాక్టర్ ఎన్.ఆనందకుమార్ : జనరల్ మెడిసిన్, ఎంబీబీఎస్ - సిద్ధార్థ మెడికల్ కాలేజి, విజయవాడ ఎం.డి - ఎస్.వి.మెడికల్ కాలేజి, తిరుపతి



డాక్టర్ ఎ.సన్నేష్‌రెడ్డి : జనరల్ మెడిసిన్, ఎం.బి.బిఎస్, నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు, ఎం.డి - నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు



డాక్టర్ ఎన్.వినయ్ : ఆర్థోపెడిక్స్, ఎంబీబీఎస్, ఎం.ఎస్ : ఆంధ్రా మెడికల్ కాలేజి, విశాఖపట్నం



డాక్టర్ ఎన్.వి.గౌరీశంకర్‌రెడ్డి : జనరల్ మెడిసిన్, ఎంబీబీఎస్ నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు, ఎం.డి, కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్



# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

పడకలు : 1,280 ప్రత్యేక విభాగాలు : 22
ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికి త్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్), | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్), | 9848549324 |
| డాక్టర్ పి. నరసింహారెడ్డి, (మెడికల్ సూపరింటెండెంట్), | 9440291048 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్), | 9491793547 |
| డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం), | 9490166200 |